రాగం :

తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల

సంగీతం :

గానం :

# 52. ఏడుకొండలవాడ !

ప॥ ఏడుకొండల వాడ ! చూడచక్కని వాడ !

పడ దడుగు నిను వీడ దిగిరార నా తోడ ॥ఏడు॥

చ॥1 నా వెంట నువు రాగ - నీ వెంట సిరి రాద?

సిరి వెంట కైవల్య - సీమయే దిగి రాద?

సురమౌని కౌశికుల - వెంటపడి నడిచావె

వరదాన శీల నా - వాంఛ నీడేర్చవా? ॥ఏడు॥

చ॥2 నిను తూచ నా మనసు తులసిపాటిది కాద ?

నీ కోర్కెలను దీర్చ నేను 'బలి' కాలేన ?

కొండ అద్దములోన కొంచమై వుండదా ?

నీ వుండ నా గుండె కొండకన్నా చేద ? ॥ఏడు॥